


# చెమట - SWEAT

*దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!*

**1. Sweat is a curse :**

Genesis(ఆదికాండము) 3:19 నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు; ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను.

దేవుడు ఆదాము హవ్వలను సృజించి వారిని ఏదేను తోటలో ఉంచాడు. అది మరణము లేని, రాని, రాలేని వాతావరణము. పై జలములు, క్రింది జలములు వేరు చేసి Perfect Eco - System ను దేవుడు వారికిచ్చి ఎప్పుడు A . C లాంటి వాతావరణంలో ఏ దిగులు, చింత లేకుండ ఉంచాడు. అందుకే పాపం చేసిన 936 సంవత్సరాలు బ్రతికారు. అయితే పాపం చేసి ఆ తోట వాతావరణంలో నుంచి బయటకు పంపబడ్డారు. నోవాహు జల ప్రళయంలో ఆ పై జలములు 40 రాత్రింబగళ్లు భూమిపైన కురిసి ప్రపంచాన్ని ముంచేశాయి. నోవాహు జలప్రళయం తరువాత మనుష్యుల ఆయుష్షు 120 కి తరువాత 80 కి 70 కి దిగి వచ్చాయి. తోట బయటకు రాకముందే చెమటను స్వాస్థ్యంగా పొందుకొని ఆదాము, హవ్వలు బయటికి వచ్చారు.

**2. God Servants Should Wear Fine Cotton Clothes To Avoid Sweat :**

Ezekiel(యెహెజ్కేలు) 44:17,18 వారు లోపటి ఆవరణపు గుమ్మములలోనికి వచ్చునప్పుడు జనుప నారబట్టలు ధరించుకొనవలెను. లోపటి ఆవరణపు గుమ్మముల ద్వారా వారు మందిరమున ప్రవేశించి పరిచర్యచేయునప్పుడెల్ల బొచ్చుచేత చేసిన బట్టలు వారు ధరింపకూడదు. అవిసెనార పాగాలు ధరించుకొని నడుములకు జనుప నారబట్ట కట్టుకొనవలెను, చెమట పుట్టించునదేదైనను వారు ధరింపకూడదు.

Exodus(నిర్గమకాండము) 28:39 మరియు సన్న నారతో చొక్కాయిని బుట్టాపనిగా చేయవలెను. సన్న నారతో పాగాను నేయవలెను; దట్టిని బుట్టాపనిగా చేయవలెను.

Exodus(నిర్గమకాండము) 35:19 పరిశుద్ధస్థలములో సేవచేయుటకు సేవావస్త్రములు, అనగా యాజకుడైన అహరోనుకు ప్రతిష్ఠిత వస్త్రములు యాజకులగునట్లు అతని కుమారులకును వస్త్రములునవియే అనెను.

సేవకులకు చెమట రాకూడదు. అలాంటి వస్త్రాలు ధరించకూడదు. అందుకే సన్నని నార బట్టలను వారికి యాజక వస్త్రాలుగా ఇచ్చారు. కాని అదేం బలహీనతో , భారత దేశంలో మండుటెండలో కుడా చలి ప్రాంతాలైన యురోపియన్ దేశాల సూటులు బూటులు వేసుకొని సేవకులు చెమట కారుస్తూ A. C లు కోరుకుంటూ ఉంటారు. ఇది వాక్య విరుద్ధం. అర్థం చేసుకొని పాటించండి.

**3. Jesus Blood Came Out As Sweat To Remove The Curse :**

Luke(లూకా సువార్త) 22:45 ఆయన వేదనపడి మరింత ఆతురముగా ప్రార్థన చేయగా ఆయన చెమట, నేల పడుచున్న గొప్ప రక్త బిందువులవలె ఆయెను.




చెమట నేల మీద పడి గొప్ప రక్త బిందువులుగా ఎప్పుడు మారుతాయంటే Medical Science ప్రకారం Under Intense High Tension and Pressure (తీవ్ర మానసిక క్షోభ అనుభవించేటప్పుడు మానవుల చర్మ స్వేద గ్రంధుల నుండి రక్తం బయటకు వస్తుందని Medical Science చెప్పుతుంది. ఇప్పుడు నాకు చెమట కార్చే పని లేకుండా దేవుడు ఏర్పాట్లు చేసి చల్లగా, హాయిగా ఉంచుతున్నారు. మండుటెండలో ఆయన మల మల మాడి నిన్ను చల్లగా ఉంచారని మర్చిపోకు. ఆలాగని చెమట రాకుండా సేవ చేయాలనుకోకు. యాజక వస్త్రాలు మరచిపోకు. అభిషేకించబడిన దైవసేవకులకు కూడా తెల్లని వస్త్రాలకంటే Jean Pants పైనే మోజు ఎక్కువౌతుంది. మీరు మీ భావి తరాలకు ఏం సందేశం అందిస్తున్నారు. Shoes తో మీ Bed లో పడుకోని మీరు, పరిశుద్ధ స్థలంలో ఏలాగు shoes వేసుకుంటున్నారు. ఆలోచించారా! చేసేవి తప్పుడు పనులు పైగా సమర్ధింపులు. దయచేసి మానండి. పరిశుద్ధ స్థలాన్ని గౌరవించండి. క్రీస్తు జీవితం గురించి మన పరిశుద్ధత గురించి నిత్యం నేర్చుకుంటూనే ఉండాలి. అందుకే Lent. మందిరంలో ఆలాగు గడపడానికి పరిశుద్ధాత్మ దేవుడు సహాయం చేయును గాక.

మొదటి ఆదాము పాపము చేయటం వల్ల శాపముగా చెమట కార్చవలసి వచ్చింది .ఆ శాపాన్ని కడపటి ఆదాము (యేసు క్రీస్తు) తన మీద వేసుకొని రక్తాన్ని చెమటగా కార్చడం వల్ల శాపము ఆశీర్వాదముగా మార్చారు.

**శాపములో వుంటావా ?**

**ఆశీర్వాదములో వుంటావా ?**